


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త




: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

12-08-2025,మంగళవారం


# జిల్లాలు 32కు పెంపు! అమరావతి పేరుతో కొత్త జిల్లా




.జిల్లాల సంఖ్య 26 నుంచి 32కి పెరిగే అవకాశం
.కొన్ని జిల్లాల సరిహద్దులు, పేర్లు, మండలాల మార్పు
.త్వరలో మంత్రి వర్గ ఉపసంఘం సమావేశం
.ఈనెల 13వ తేదీన నిర్ణయం

**విజయవాడ, ఆగస్టు11:**జిల్లా, మండల, గ్రామాల పేర్లు, సరిహద్దులు మార్పులు చేసేందుకు తగిన సూచనలు చేసేందుకై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రుల బృందం మొదటి సారి ఈనెల 13వ తేదీన అంటే బుధవారం ఉదయం 11 గంటలకు జరుగుతుంది. ఈ సమావేశం వెలగపూడి సచివాలయంలోని రెండో బ్లాక్ మొదటి అంతస్తులో గల కాన్ఫరెన్స్ హాల్లో సమావేశమోతోందని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. గత వైఎస్సార్సీ ప్రభుత్వం జిల్లాల పునః వ్యవస్థీకరణ చేసినప్పుడు ఒక నియమం అంటూ పాటించకుండా అడ్డదిడ్డంగా చేసేశారు. దీంతో కొన్ని జిల్లాల్లో ప్రజలు జిల్లా కేంద్రంకు వెళ్లి పని చేయించుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. అలాగే కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలకు పేర్లుపెట్టడం లోనూ వివాదాలు తలెత్తాయి. మొత్తంగాజిల్లా, మండల, గ్రామాల పేర్లనుమార్చాలంటూ, వాటి సరిహద్దులు మార్చాలంటూ ప్రజలు, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వానికి పదేపదే విన్నవించుకున్నారు. ఈనేపథ్యంలో కూటమిప్రభుత్వం ఈ అంశాలపై అధ్యయనం చేసి పరిష్కార మార్గాలను చూపేందుకు రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ తోపాటు మరో ఆరుగురితో మంత్రుల బృందాన్ని ఏర్పాటుచేసింది. ప్రజావసరాలకు అనుగుణంగా జిల్లాల సరిహద్దుల మార్పుకసంబంధించి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. కొన్నిజిల్లాల సరిహద్దులు, పేర్లు, మండలాల మార్పులపై మంత్రివర్గ ఉపసంఘం కసరత్తు చేస్తుండగా, అవి స్వరూపం మార్చుకోనున్నాయి జిల్లాలసంఖ్య 26నుంచి32కి పెరిగే అవకాశం ఉంది. అన్నమయ్య రాజంపేట జిల్లాలో రాజంపేట, రైల్వే కోడూరు, రాయచోటి, బద్వేలు నియోజకవర్గాలుంటాయి.



# ట్రంప్ సుంకాలతో అమెరికాలో నిత్యావసరాల ధరలకు రెక్కలు

**వాషింగ్టన్, ఆగస్టు 12:** అమెరికా ప్రభుత్వం ఇటీవల కొత్తగా విధించిన సుంకాలు ఇప్పుడు సామాన్య ప్రజల జేబులకు గట్టిగా పడుతున్నాయి. ట్రంప్ పాలనలో తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ఒక్కో కుటుంబానికి ఏటా సగటున 2,400 (సుమారు 2.11 లక్షలు)అదనపు ఖర్చు వచ్చే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఈ నెల 7నుంచి ఈ టారిఫ్‌లు అమల్లోకి రాగానే దేశవ్యాప్తంగా నిత్యావసర వస్తువుల ధరలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. వినియోగదారులు షాపింగ్‌కు వెళ్లినప్పుడు దుకాణాల్లో ఉన్న రేట్లను చూసి షాక్ అవుతున్నారు. పాత స్టిక్కర్ల మీద కొత్త ధరలు అంటించి విక్రయాలు జరుగుతున్నాయి. వాల్‌మార్ట్‌కి వెళ్లిన మెర్సిడెస్ చాండ్లెర్ అనే మహిళ, ధరల పెరుగుదలపై సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో ఈ వ్యవహారం వైరల్ అయ్యింది. ఆమె చెప్పిన వివరాల ప్రకారం, ఒక కోటు ధర 6.98 నుంచి 10.98కి పెరిగింది. అలాగే, బ్యాక్‌ప్యాక్ ధర19.97 నుంచి 24.97కి చేరింది. ఆమె చెప్పినట్లే, అన్ని వస్తువుల్లో ఇదే పరిస్థితి కనిపిస్తోంది. వినియోగదారులు ముందుగానే కొనుగోళ్లకు మొగ్గు చూపుతున్నారు. భవిష్యత్తులో ధరలు ఇంకా పెరుగుతాయనే భయంతో, ప్రజలు అవసరమైన వస్తువులను ముందుగానే కొనుగోలు చేయడానికి యత్నిస్తున్నారు. ఏ వస్తువు ధర పెరిగే అవకాశం ఉందో తెలుసుకోవడానికి ఏఐ టూల్స్‌ను కూడా ఉపయోగిస్తున్నారు. ఇది వినియోగదారుల ఆందోళన ఎంతమేరకు ఉందో చెప్పడానికి నిదర్శనం. ఈ పెరిగిన సుంకాల >>2

# డీఎస్సీ ఫలితాలు.. అభ్యర్థులకు అలర్ట్




**విజయవాడ, ఆగస్టు11:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీ పరీక్షా ఫలితాలు నిన్న రాత్రి విడుదలయ్యాయి. విద్యాశాఖ ఈఫలితాలను డీఎస్సీ నార్మలైజేషన్ మార్కులు, టెట్ వెయిటేజీ మార్కులను కలిపిప్రకటించింది. అయితే, అభ్యర్థులు తమటెట్ మార్కుల పై ఏవైనా అభ్యంతరాలు ఉంటే వాటిని అప్‌డేట్ చేసుకునేందుకుఈరోజు, రేపు(ఆగస్టు12, 13తేదీలలో) అవకాశం కల్పించింది. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ మార్కులను ఒకసారి సరిచూసు కోవాలని అధికారులు సూచించారు. తుదిమార్కుల ప్రకటన, ఎంపిక ప్రక్రియ అభ్యర్థుల నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన తర్వాత, అధికారులు సవరించిన తుది మార్కులను విడుదల చేయనున్నారు. అనంతరం, జిల్లాల వారీగా అభ్యర్థుల తుది జాబితాలను ప్రకటించే అవకాశం ఉంది. ఈజాబితాల ఆధారంగా పోస్టులు, రిజర్వేషన్ల ప్రకారం ఎంపికైన అభ్యర్థుల వివరాలను విద్యాశాఖ వెల్లడించనుంది. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాతే ఎంపికైన >>2



# మోసాలను అరికట్టేందుకు కేంద్రం కీలక నిర్ణయం!

**హైదరాబాద్, ఆగస్టు11:** ఇంటర్నెట్ వాడకంతోపాటు దేశంలో సైబర్ మోసాలు కూడా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర హోంశాఖ సీరియస్‌గా ఆలోచనలో పడింది. దేశవ్యాప్తంగా సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ముందుకు వచ్చింది. సైబర్ అవగాహన కార్యక్రమానికి తెలంగాణను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసింది. కేంద్ర మంత్రి అమిత్ షా ఆదేశాలతో హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా అవగాహన సదస్సులు జరగనున్నాయి. సైబర్ మోసాలకు సంబంధించి నిందితుల సిమ్ కార్డులను వెంటనే బ్లాక్ చేయాల్సిందిగా రాష్ట్రాల ఎస్పీలకు అనుమతి ఇచ్చారు. ఇందులో భాగంగా బ్యాంకింగ్ మరియు టెలికాం వివరాలను కూడా వెంటనే అందుబాటులోకి తేవాలని నిర్ణయించారు. పోలీసులకు సమన్వయ్ మరియు ప్రతిబింబ్ మాడ్యూళ్లు 4 ఆధ్వర్యంలో సమన్వయ్ ప్లాట్‌ఫాం ఏర్పాటైంది. ఇది రాష్ట్రాల మధ్య సమాచారం పంచుకునేందుకు ఉపయోగపడుతుంది. నేరగాళ్ల ఖచ్చితమైన లొకేషన్, టెలికాం డేటాను ప్రతిబింబ్ మాడ్యూల్ ద్వారా పంపొచ్చు. సైబర్ నేరాల దర్యాప్తులో కీలకమైన బ్యాంక్ స్టేట్‌మెంట్లు, సీసీ టీవీ ఫుటేజీ లాంటి డేటా, కొత్త మాడ్యూళ్ల ద్వారా త్వరగా >>2

# కొత్త ఫిల్మ్ పాలసీ ఈ యేడాది నంది అవార్డులు ఇస్తాం:మంత్రి దుర్గేష్

**విజయవాడ, ఆగస్టు11:**రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, త్వరలోనే సమగ్రమైన నూతన ఫిల్మ్ పాలసీని తెస్తామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. వెలగపూడి సెక్రటేరియట్లోని రెండవ బ్లాక్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఈ మేరకు మంత్రి కందుల దుర్గేష్తో సినీ నిర్మాతలు భేటీ అయ్యారు. సినిమా పరిశ్రమకు సంబంధించిన సమస్యలతో రూపొందించిన డాక్యుమెంట్ని నిర్మాతలు మంత్రి కందుల దుర్గేష్కు అందించారు. సినిమా పరిశ్రమ సమస్యలు, 24 విభాగాల అభివృద్ధిపై సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్తో సమావేశం ఏర్పాటు చేయాల్సిందిగా మంత్రి దుర్గేష్ను నిర్మాతలు అభ్యర్థించారు. ఈ సందర్భంగా సినిమా షూటింగ్లు, కొత్త సినిమా విడుదల, నూతన ఫిల్మ్ పాలసీ తదితర అంశాలపై చర్చించారు. అనంతరం సెప్టెంబర్ మొదటి లేదా రెండోవారంలో సిఎం, డిప్యూటీ సిఎంలతో సమావేశం ఏర్పాటు చేయిస్తానని హామీఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏ సహకారం కావాలని కోరుకుంటున్నారు, చిత్ర పరిశ్రమ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర అధ్యయనం చేసి సరైన ప్రతిపాదనలతో రావాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్మాట్లాడుతూ తెలుగు సినిమా పరిశ్రమ అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహకారం, చేస్తున్న కృషిని సినీ నిర్మాతలు అభినందించిందని మంత్రి దుర్గేష్ తెలిపారు. రాష్ట్రంలో తెలుగు చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించామన్నారు. రాష్ట్రంలో స్టూడియోల నిర్మాణం, డబ్బింగ్ థియేటర్లు, రీ రికార్డింగ్ థియేటర్లు తదితర మౌలిక సదుపాయాల ఏర్పాటు అంశంలో ముందుకు వస్తే ప్రభుత్వ సహకారం అందిస్తామన్నారు. ఈ అంశంపై త్వరలోనే ఒకసమావేశం ఏర్పాటుచేసి నిర్ణయం తీసుకుంటామన్నారు. నిర్మాతలు సూచించిన సలహాలు, సూచనలు సిఎం, డిప్యూటీ సిఎంల దృష్టికి తీసుకెళ్లడానికి ఈ సమావేశం తొలి మెట్టుగా భావిస్తున్నామన్నారు. నంది



అవార్డులు, నంది నాటకోత్సవాల విషయంలో సిఎం చంద్రబాబునాయుడు స్పష్టమైన నిర్ణయం తీసుకున్నారని, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ స్పష్టమైన సూచనలు చేశారని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈ ఏడాది నంది అవార్డులు తప్పకుండా ఇస్తామని స్పష్టం చేశారు. ఏ విధానంలో నందిఅవార్డుల కార్యక్రమం నిర్వహిస్తే చిత్ర పరిశ్రమకు ఉపయోగపడుతుందో ఆ తరహా ఆలోచన చేసి నిర్ణయం తీసుకోవాలని నిర్మాతలకు సూచించారు. తదుపరి సమావేశంలో నంది అవార్డుల విషయంపై స్పష్టత వస్తుందన్నారు. ఇరు రాష్ట్రాలకు తెలుగు సినిమా ఒక్కటే అన్నారు. ఉత్తమ చిత్రం ఎక్కడైనా ఉత్తమంగానే నిలబడుతుందని అన్నారు. నంది అవార్డుల ఎంపిక ఇరు రాష్ట్రాలు కలసి చేయాలా, విడివిడిగా చేయాలనే అంశంపై నిర్మాతలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారని తెలిపారు. ఈ అంశాన్ని సిఎం, డిప్యూటీ సిఎం ల దృష్టికి తీసుకువెళ్తానన్నారు. సినిమా రూపకల్పన, విధి విధానాల విషయంలో బడ్జెట్ ను ప్రాతిపదికగా తీసుకొని ఏయే సినిమాలకు ప్రభుత్వం తరఫున ఏరకమైన సాయం అందించాలనే అంశంపై చర్చించామన్నారు. త్వరలోనే ఈఅంశంపై తగునిర్ణయం తీసుకుంటామని నిర్మాతలకు మంత్రి దుర్గేష్ స్పష్టమైన వివరణ ఇచ్చారు.



# భారీగా తగ్గిన పసిడి ధరలు

**న్యూఢిల్లీ, ఆగస్టు11:** పసిడి ప్రియులకు గుడ్ న్యూస్. ఆగస్టు ఫస్ట్ వీక్ నుండి పెరుగుతూ వచ్చిన పసిడిధరలు రెండురోజుల నుంచి తగ్గుముఖం పడుతున్నాయి. ఈ రోజు 100 గ్రాముల ధర రూ. 8,800తగ్గింది. భారత్అమెరికా దేశాల మధ్య సుంకాల వార్ దెబ్బకి బంగారం ధరల్లో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఆగస్టు 2 నుంచి 10 గ్రాముల ధర దాదాపు రూ.6 వేలకు పైగానే పెరిగింది. తాజాగా పసిడి ప్రియులకు కొంచెం ఊరట కలిగిస్తూ ధరలు తగ్గాయి. రానున్న పండుగ సీజన్ నేపథ్యంలో బంగారం ధరలు ఇంకా తగ్గే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆగస్టు 12 మంగళవారం బంగారం ధరలను పరిశీలిస్తే. 24 క్యారట్ల గ్రాము బంగారం ధర88 రూపాయిలు తగ్గింది. ప్రస్తుతం గ్రాము బంగారం ధర రూ.10,140 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారట్ల గ్రాము బంగారం ధర 9,295 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 18 క్యారట్ల గ్రాము బంగారం ధర రూ.7,605 వద్ద ట్రేడ్ అవుతోంది. >>2

# భారత్ సరిహద్దుల వెంట చైనా ప్రాజెక్టుల నిర్మాణం

**న్యూఢిల్లీ, ఆగస్టు11:** భారత సరిహద్దుల వెంట వరుసగా వివాదస్పద నిర్మాణాలు చేపడుతూనే ఉంది. ఇప్పటికే టిబెట్ లోని యార్లంగ్ జాంగ్బో నదిపై ప్రపంచంలోనే అత్యంత భారీ జల విద్యుత్తు ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టిన చైనా తాజాగా మరోకీలక ప్రాజెక్టుకు సన్నద్ధమవుతోంది. భారత సరిహద్దు సమీపంలో భారీరైల్వేలైన్ పనులు చేపట్టేందుకు సిద్ధమైంది. టిబెట్‌ను షిన్‌జాంగ్ ప్రావిన్స్‌తో కలుపుతూ ఈ రైల్వేలైన్ ను నిర్మించనున్నది. ఈ రైల్వే మార్గంలోని కొంత భాగం వాస్తవాధీన రేఖ వెంబడి వెళ్లనున్నాయి. దీంతో భారత్ సరిహద్దు ప్రాంతంలో రక్షణపరమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని భారత్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. భారత్ సరిహద్దుల వెంట చైనా ప్రాజెక్టుల నిర్మాణం భారత్ సరిహద్దుల వెంట చైనా ప్రాజెక్టుల నిర్మాణం సరిహద్దు ప్రాంతంలో రక్షణపరమైన సమస్యలు షిన్‌జాంగ్ లోని హోటాన్, టిబెట్‌లోని లాసాల ప్రాంతాలను కలుపుతూ ఈరైల్వే లైన్ పనులు చేపట్టనున్నారు. దీని నిర్మాణ పనులు ఈ ఏడాది ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయని సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ తన కథనంలో తెలిపింది. ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం 95బిలియన్ యువాన్ల (రూ. 1.15లక్షల కోట్లు)మూలధనాన్ని ఖర్చు చేయనుంది. ఈ నిర్మాణానికి ది షిన్‌జాంగ్‌టిబెట్ రైల్వే కంపెనీని అధికారికంగా రిజిస్టర్ చేసినట్లు చైనా ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న షాంఘై సెక్యూరిటీస్ న్యూస్ వెల్లడించినట్లు తన కథనంలో వివరించింది. ఈ రైల్వే మార్గంలోని



కొన్ని భాగాలు చైనాభారత్ సరిహద్దులోని ఎల్‌ఓసీ సమీపం నుంచి వెళ్లనున్నాయి. దీని మూలంగా సరిహద్దు ప్రాంతంలో రక్షణపరమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. గతంలో తూర్పు లడఖ్‌లో భారత్‌చైనా సైనికుల మధ్య ఏర్పడిన ఘర్షణ ఏర్పడిన విషయం తెలిసిందే. భారీ జలవిద్యుత్తు ప్రాజెక్టు కూడా ఇప్పటికే చైనా ప్రపంచంలోనే అత్యంత భారీ జల విద్యుత్తు ప్రాజెక్టు నిర్మాణాన్ని చైనా మొదలు పెట్టింది. శనివారం మొదలైన ఈ ప్రాజెక్టు పనుల కార్యక్రమంలో చైనా ప్రధాని లీ కియాంగ్ కూడా పాల్గొన్నారు. టిబెట్‌లోని యార్లంగ్ జాంగ్బో (బ్రహ్మపుత్ర) నదిపై ఈ వివాద స్పద ప్రాజెక్టును చేపడుతోంది. దీనికోసం చైనా దాదాపు 1.2 ట్రిలియన్ యువాన్‌లు (సుమారు రూ.14లక్షల కోట్లు)ఖర్చు పెట్టనున్నట్లు తెలుస్తోంది. కాగా చైనా యాజియాంగ్ గ్రూప్ పేరుతో కొత్తగా ఓ సంస్థను ఏర్పాటు చేసిన చైనా ప్రాజెక్టు నిర్మాణ పనులను దానికి అప్పజెప్పినట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్టులో మొత్తం ఐదు డ్యామ్‌లు ఉంటాయని తెలుస్తోంది. డ్యామ్ నిర్మాణం వల్ల పర్యావరణానికి తీరని నష్టం చైనా ఈ ప్రాజెక్టును భారీ ఖర్చుతో చేపడుతుంది. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ప్రాజెక్టుగా ఇది నిలువనుంది. దీనిద్వారా ఏటా 300 బిలియన్ కిలోవాట్‌అవర్స్ విద్యుత్తును ఉత్పత్తి చేయాలన్నది చైనా లక్ష్యం. ఇది చైనా గతంలో నిర్మించిన త్రీగోర్జెస్ డ్యామ్‌కన్నా మూడురెట్లు పెద్దది. బ్రహ్మపుత్ర నది గ్రేట్ బెండ్‌గా పిలిచే ప్రాంతంలోని భారీ వంపు ప్రాంతంలో రెండువేల మీటర్ల దిగువకు ప్రవహిస్తుంది. దానికి స్వల్పదూరంలో నిటారుగా నీళ్లు పడటంవల్ల అక్కడ జల విద్యుత్తు ఉత్పత్తికి అవకాశాలున్నాయి. భారతదేశం దానిని క్లెయిమ్ చేసుకుంటోంది; ఇది ఎక్కువగా జనావాసాలు లేని ఎత్తైన బంజరు భూమి, కానీ అంచులలో కొన్ని ముఖ్యమైన పచ్చిక బయళ్ళు ఉన్నాయి.

# తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిపై ఆరోపణలకు హెచ్చరిక, క్షమాపణ ఆదేశం

**హైదరాబాద్, ఆగస్టు 11:**న్యాయమూర్తిపై నిరాధార ఆరోపణలు సుప్రీంకోర్టు ఆగ్రహం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై 2016లో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు విచారణ సందర్భంగా, హైర్టు న్యాయమూర్తి జస్టిస్ మోసుమీ భట్టాచార్య పక్షపాతంగా వ్యవహరించారని ఆరోపిస్తూ ఎన్. పెద్దిరాజు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను జులై 29, 2025న కొట్టివేసిన సుప్రీంకోర్టు, పిటిషనంతో పాటు న్యాయవాదులు రితేష్ పాటిల్, నితిన్ మిశ్రాల పై కోర్టుధిక్కరణ కేసు చేపట్టింది. న్యాయమూర్తులపై నిరాధార ఆరోపణలు చేయడం సహించరాని నేరమని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ స్పష్టం చేశారు. జస్టిస్ మోసుమీ భట్టాచార్యకు బేషరతు క్షమాపణ ఆగస్టు 11, 2025న జరిగిన విచారణలో, పిటిషనర్ తరఫు న్యాయవాదులు అఫిడవిట్ ద్వారా క్షమాపణలు చెప్పినట్టు తెలిపారు. అయితే, సీజేఐగవాయ్, సుప్రీంకోర్టుకు క్షమాపణ సరిపోదు, జస్టిస్ మోసుమీ భట్టాచార్యకు నేరుగా బేషరతుక్షమాపణ చెప్పాలి, అని ఆదేశించారు. వారంలోగా తెలంగాణ హైకోర్టులో అఫిడవిట్ సమర్పించి, క్షమాపణలను జస్టిస్ భట్టాచార్య ముందు ఉంచాలని హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌కు సూచించారు. న్యాయమూర్తుల గౌరవాన్ని కాపాడే బాధ్యత: సీజేఐ జస్టిస్ గవాయ్, ఈమధ్యకాలంలో కొందరు న్యాయవాదులు ట్రయల్, హైకోర్టు న్యాయమూర్తులపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు, ముఖ్యంగా రాజకీయ నాయకుల కేసుల్లో ఈధోరణి ఎక్కువైంది. ఇది అస్సలు సహించబోం. హైకోర్టు న్యాయమూర్తుల గౌరవాన్ని కాపాడే బాధ్యత సుప్రీంకోర్టుకు ఉంది," అని హెచ్చరించారు. ఈ



ఆదేశాలు న్యాయవాదులు, పిటిషనర్లకు గట్టి సందేశం పంపాయి. కేసు నేపథ్యం:రేవంత్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ కేసు 2016లోతెలంగాణముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు విచారణ సందర్భంగా, జస్టిస్ మోసుమీ భట్టాచార్య కేవలం కొద్ది నిమిషాలు మాత్రమే వాదనలు విన్నారని, కేసును వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలని పిటిషనర్ ఎన్. పెద్దిరాజు ఆరోపించారు. ఈ ఆరోపణలను సుప్రీంకోర్టు నిరాధారంగా తోసిపుచ్చింది. అందరూ గళం వినిపించాల్సిన సమయం ఇదే అని ఆమె పేర్కొన్నారు. తదుపరి విచారణ: నాలుగు వారాలకు వాయిదా సుప్రీంకోర్టు, జస్టిస్ మోసుమీ భట్టాచార్య క్షమాపణలను పరిగణనలో కి తీసుకోవాలా వద్దా అనే నిర్ణయాన్ని ఆమెకే వదిలింది. హైకోర్టులో ప్రక్రియపూర్తయిన తర్వాత, నాలుగు వారాల్లో ఈ కేసును మళ్లీ విచారిస్తామని తెలిపింది. ఈఆదేశాలు న్యాయవ్యవస్థలో గౌరవం, బాధ్యతాయుత ప్రవర్తనను ఉద్ఘాటిస్తున్నాయి.

# కీసర ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం.




కీసర ఔటర్‌రింగ్ రోడ్డుపై ఘోరరోడ్డు ప్రమాదం జరిగింది. ట్రాలీ ఆటో అదుపుతప్పి ముగ్గురు వలస కూలీలపైకి దూసుకెళ్లి అక్కడికక్కడే వారి మృతికు దారితీసింది. ఘటనపై స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీవనోపాధి కోసం వలస వచ్చిన ముగ్గురుకూలీలు ఘటనకు గురైనవారు ఒడిశా రాష్ట్రానికి చెందిననారాయణ (28), చెక్మోహన్ (24), జైరామ్ (32). వారు రెండు రోజుల క్రితమే శామీర్‌పేట ప్రాంతానికి వలసవచ్చి, వీళిళి పక్కన మొక్కల వద్ద కలుపు మొక్కలుతొలగించే పనిలో చేరారు. మధ్యాహ్న భోజనానంతరం రోడ్డుపక్కనే విశ్రాంతి తీసుకుంటుండగా ఈ విషాదఘటన చోటుచేసుకుంది. వేగంగా దూసుకొచ్చిన ట్రాలీఆటో విశాఖపట్నం నుండి సెల్‌టవర్ సామాగ్రితో మేడ్చల్‌కు వస్తున్న ట్రాలీఆటో, డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో మొదట రెయిలింగ్‌ను ఢీకొట్టి ఆపై వాలంటీన్ కూలీలపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదాన్ని గమనించిన కొంతమంది >>2

## డీఎస్సీ ఫలితాలు.. అభ్యర్థులకు అలర్ట్

>> ప్రభావం ప్రధానంగా దిగుమతి చేసే ఉత్పత్తులపై కనిపిస్తోంది. డైపర్లు, షాంపూలు, స్కిన్‌కేర్ ఉత్పత్తులు, చైనా నుంచి వచ్చే ఆటబొమ్మలు, మద్యం, కార్లు, వాటి విడిభాగాలు అన్నింటిపైనా ధరలు పెరిగే అవకాశం ఉంది. నిపుణుల అంచనా ప్రకారం, సగటుగా ధరల పెరుగుదల 35 వరకు ఉండొచ్చు.దిగుమతులను నిలిపేసిన పెద్ద కంపెనీలు ఈ పరిణామాల మధ్య అమెజాన్, వాల్‌మార్ట్ వంటి దిగ్గజ సంస్థలు తాత్కాలికంగా తమ దిగుమతులను నిలిపివేశాయి. సరుకుల సరఫరా నిలిపివేయమని ఎగుమతిదారులకు సూచించారనే వార్తలు వచ్చాయి. దీని వల్ల బేసిక్ ఉత్పత్తులు – దుస్తులు, టాయ్‌లెట్ పేపర్, టూత్‌పేస్ట్, డిటర్జెంట్‌లు వంటి వాటికి డిమాండ్ పెరిగింది, అలాగే ధరలూ.ఇప్పటికే మార్కెట్‌లో ఈ ప్రభావం కనిపిస్తుంది. రోజువారీ ఖర్చులపై భారం పెరగడం, కొనుగోలు శక్తిని ప్రభావితం చేస్తోంది. మధ్య తరగతి ప్రజల జీవితాల్లో ఈ నిర్ణయం నేరుగా తాకుతున్నది. ప్రభుత్వం తీసుకున్న ఆర్థిక విధానాల ప్రభావం ఎప్పుడూ ప్రజల జేబులోనే పడుతుంది – ఇదే ఈ పరిణామానికి తార్కిక విశ్లేషణ.

## డీఎస్సీ ఫలితాలు.. అభ్యర్థులకు అలర్ట్

>> అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తారు.అభ్యర్థులకు సూచనఫలితాల ప్రకటన,ఆ తర్వాత జరిగే అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియ అత్యంత కీలకమైనవి.ఏవైనా తప్పులు ఉంటే వెంటనే వాటిని సరిదిద్దుకునేందుకు అభ్యర్థులకు ఇది ఒక సువర్ణావకాశం.కాబట్టి,అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌ను నిరంతరం పరిశీలిస్తూ,తమకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే సకాలంలో తెలియజేయాలి. ఈ ప్రక్రియ పూర్తయితేనే నియామక ప్రక్రియ వేగవంతం అవుతుంది.

## సైబర్ నేరగాళ్లకు ఇక చుక్కలే .. మోసాలను అరికట్టేందుకు కేంద్రం కీలక నిర్ణయం!

>> అందించేందుకు సిస్టమ్‌ను రూపొందించారు.దర్యాప్తు అధికారులు ఇక వేగంగా కేసులు ఛేదించగలుగుతారు.సైబర్ కమాండో ప్రోగ్రామ్–దేశానికి కొత్త దిశ ఇది ప్రధాని మోదీ ఆవిష్కరించిన ప్రోగ్రామ్. ఇందులో పోలీసుల నుంచి అత్యుత్తమ నైపుణ్యాలు ఉన్న వారిని ఎంపిక చేస్తారు. ఇప్పటికే మొదటి బ్యాచ్ 407 మందికి శిక్షణ పూర్తైంది.డిజిటల్ ఫోరెన్సిక్,సైబర్ హ్యాండ్లింగ్‌లో వీరు నిపుణులు.ప్రతి జిల్లా నుంచి 10 మందిని ఎంపిక చేసి ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వనున్నారు. హోంగార్డు నుంచీ ఎస్పీ దాకా అందరూ ఇందులో భాగమవుతారు. వారిని నిపుణులు పాటు అవగాహన కల్పిస్తారు.శిక్షణ పొందిన పోలీసులు తమ జిల్లాల్లో ముఖ్య వ్యక్తులకు సెమినార్లు నిర్వహిస్తారు.టీచర్లు, న్యాయవాదులు,డాక్టర్లు,జర్నలిస్టులు,ప్రొఫెసర్లతో మొదలుపెట్టి గ్రామాల దాకా వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలన్నదే లక్ష్యం.గ్రామా గ్రామాన సైబర్ అవగాహన రూట్‌మ్యాప్ ఈ శిక్షణ అనంతరం పోలీసులు ప్రత్యేక రోల్ ప్లాన్‌తో గ్రామాల్లోకి వెళ్తారు. అక్కడ ప్రజలకు సైబర్ మోసాల గురించి నేరుగా వివరించి, ఎలా జాగ్రత్త పడాలో చెబుతారు.సైబర్ మోసాలపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ఇదో గొప్ప అవకాశం అని బండి సంజయ్ అన్నారు. ఐ4సీ సేవలు ప్రజలకు ఉపయోగపడాలన్నదే తమ ఉద్దేశమని స్పష్టం చేశారు.

## భారీగా తగ్గిన పసిడి ధరలు

>> 100 గ్రాముల 24 క్యారెట్ల బంగారం రూ.8,800 తగ్గి రూ. 10,14,000 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే 22 క్యారట్ల బంగారం ధర 100 గ్రాములు రూ.8000 తగ్గి రూ. 9,29,500 వద్ద ట్రేడ్ అవుతోంది. 18 క్యారట్ల బ్గి ధర రూ.6,600 తగ్గి 100 గ్రాములు రూ.7,60,500 వద్ద ట్రేడ్ అవుతోంది. హైదరాబాద్ నగరంలో నేడు బంగారం ధరలను చూసినట్లయితే 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,01,400 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.92,950 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.76,050 గా నమోదైంది.విజయవాడ, చెన్నై, ముంబై, ఢిల్లీలలో బంగారం ధరలు 10 గ్రాముల 24 క్యారట్ల బ్గి ధర రూ.1,01,400 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.92,950 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.76,050 గా నమోదైంది. చెన్నైలో బంగారం ధరలను పరిశీలించినట్లయితే 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,01,400 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.92,950 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.76,750 గా నమోదైంది. ముంబైలో బంగారం ధరలను పరిశీలించినట్లయితే 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,01,400 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.92,950 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.76,050 గా నమోదైంది. ఇక ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,01,550 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ. రూ. రూ.93,100 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.76,180 గా నమోదైంది.అహమ్మదాబాద్ ,విశాఖపట్నంలలో..ఇక అహమ్మదాబాద్ లో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,01,450 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.93,000 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.76,090 గా నమోదైంది. బెంగుళూరులో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,01,400 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.92,950 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.76,050 గా నమోదైంది. విశాఖపట్నం విషయానికి వస్తే..10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,01,400 దగ్గర ట్రేడ్ అవుతోంది.

## కీసర ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం

>> కూలీలు తప్పించుకోగలిగినా, ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.డ్రైవర్ నిద్రమత్తులోనే ప్రమాదం పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో డ్రైవర్ గణేశ్ నిద్రమత్తులో వాహనం నడిపినట్టు గుర్తించారు. ఇది ప్రమాదానికి ప్రధాన కారణమని భావిస్తున్నారు. అతడిని అరెస్టు చేసి, కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతున్నట్లు కీసర సీఐ ఆంజనేయులు తెలిపారు.ఇటీవలే ఉపాధి కోసం వచ్చి ప్రాణాలు కోల్పోయిన ఈ ముగ్గురు కూలీల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. వారి బంధువులకు సమాచారం అందించబడి, అధికారుల తరఫున సహాయం కల్పించే చర్యలు తీసుకుంటున్నారు.

## కార్మికుల భద్రత, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం: మంత్రి సుభాష్



**విజయవాడ,ఆగస్టు12:** కార్మికుల భద్రత, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, కార్మికుల ఆరోగ్య రక్షణకు కృషి చేస్తున్నామని రాష్ట్ర కార్మిక, కర్మాగార, బాయిలర్స్ అండ్ వైద్య భీమా సేవల శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఈఎస్ఐ వైద్యశాల ప్రాంగణంలో స్టేట్ బ్యాంక్ సుభాష్ ఆఫ్ ఇండియా సహకారంతో సీఎస్ఆర్ ఫండ్స్ తో ఏర్పాటు చేసిన 2 అంబులెన్స్ లను మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి మాట్లాడుతూ ఈఎస్ఐ వైద్యశాలల్లో 500 ఖాళీలను త్వరలో భర్తీ చేయనున్నామని మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. అలాగే వైద్యశాలల్లో వైద్య పరికరాల కొనుగోలుకు అనుమతులు వచ్చాయన్నారు. ఫ్యాక్టరీల్లో జీరో ప్రమాదాల నివారణకు కూటమి ప్రభుత్వం శాయశక్తుల కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వ తప్పిదాల వల్లే గతేడాది కరా ప్రమాదాలు చోటు చేసు కున్నాయని, వాటి నివా రణకు పలు చర్యలు తీసుకుంటున్నా మన్నారు. కార్మికుల ఆరోగ్య భద్రపై దృష్టి సారించామని వారికి అవసరమైన సేవలను గంటలు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు 24 తీసుకుంటున్నామని వివరించారు. సేవలను మరింత విస్తృత పరచడంలో భాగంగా ఎస్ బి ఐ సహకారంతో సీఎస్ఆర్ ఫండ్స్ తో ఏర్పాటు చేసిన అంబులెన్స్ లను అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. కొద్ది రోజుల క్రితం యూనియన్ బ్యాంక్ సహకారంతో రూ.43 లక్షల విలువైన అంబులెన్స్ ను ఈఎస్ఐ వైద్యశాలకు అందించడం జరిగిందన్నారు. ఈ అంబులెన్స్ ల్లో వెంటిలేటర్, ఈసీజీ తదితర రోగికి అత్యవసర పరికరాలు ఏర్పాటు చేయడమైనదన్నారు.కార్మికుల కోసం వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడంలో భాగంగా రాష్ట్రంలో వైద్యశాలలు, 96 డిస్పెన్సరీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రమాదకరమైన రసాయన కర్మాగారాల్లో రికార్డుల మూల్యాంకనం చేయడానికి పరిశ్రమల్లో విద్యార్థులకు ఇంటర్న్ షిప్ లు కల్పించడానికి, ఫ్యాక్టరీల్లో భద్రకు సంబంధించి విశ్వవిద్యాలయాల నుంచి సాంకేతిక సహకారం తీసుకునేందుకు జెఎన్టీయూ కాకినాడ యూనివర్సిటీతో మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎంఓయూ చేసుకోవడం జరిగింది.ఈ నెల 4న శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ, జెఎన్టీయూ అనంతపురం,ఏపీ ప్రొడక్టవిటీ కౌన్సిల్ తో కూడా ఒప్పందాలు చేసుకున్నామని మంత్రి వాసంశెట్టి సుభాష్ వివరించారు.ఈ ఒప్పందాల్లో భాగంగా పరిశ్రమల్లో విద్యార్థులకు ఇంటర్నషిపు అవకాశం కల్పిస్తామన్నారు.

# యాపిల్‌పై ఎలాన్ మస్క్ తీవ్రహెచ్చరికలు



**వాషింగ్టన్,ఆగస్టు12:**టెక్నాలజీ రంగంలో కృత్రిమ మేధ ఆధిపత్య పోరు మరింత తీవ్రరూపం దాల్చింది.టెస్లా,స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్, టెక్ దిగ్గజం యాపిల్‌పై సంచలన ఆరోపణలు చేస్తూ మంగళవారం న్యాయపరమైన చర్యలకు దిగుతామని హెచ్చరించారు.యాపిల్ తన యాప్ స్టోర్‌లో ఓపెన్‌ఏఐకి చెందిన చాట్‌జీపీటీకిఅనైతికంగా కొమ్ముకాస్తోందని,ఇది తమ సొంత ఏఐ స్టార్టప్ ఎక్స్‌ఏఐ ఎదుగుదలను అడ్డుకుంటోందని ఆయన మండిపడ్డారు.చట్ట పరమైన చర్యలు యాపిల్ ప్రవర్తిస్తున్న తీరు వల్ల,ఓపెన్‌ఏఐ తప్ప మరే ఇతర ఏఐ కంపెనీ యాప్ స్టోర్‌లో నంబర్ వన్‌స్థానానికి చేరుకోవడం అసాధ్యంగా మారింది. ఇదిస్పష్టంగా యాంటీట్రస్ట్ నిబంధనలను ఉల్లంఘించడమే.దీనిపై ఎక్స్‌ఏఐ తక్షణమే చట్టపరమైనచర్యలు తీసుకుంటుంది అనిమస్క్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పోస్ట్‌చేశారు.మరో పోస్టులో,దురదృష్టవశాత్తు మాకు వేరే మార్గం లేదు. యాపిల్ ఈవిషయంలో చిన్నపాటి పక్షపాతం చూపడం లేదు,ఏకంగా వాళ్ల బరువునంతా మోసింది అంటూ తన ఆగ్రహాన్ని వ్యక్తంచేశారు. 60నుంచి 2వ స్థానానికి ఎగబాకిన గ్రాక్ ర్యాంకు ఎలాన్‌మస్క్‌కు చెందిన ఎక్స్‌ఏఐ రూపొందించిన గ్రాక్,ఓపెన్‌ఏఐకి చెందిన చాట్‌జీపీటీ మధ్యపోటీ తీవ్రమవుతున్న తరుణంలో ఈఆరోపణలు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.గత నెలలో ఎక్స్‌ఏఐ గ్రాక్ 4ను విడుదల చేసింది.ఇమేజ్, వీడియో జనరేషన్ కోసం గ్రాక్ ఇమేజిన్ వంటి కొత్త ఫీచర్లను కూడా జోడించింది.దీంతో యాపిల్ ప్రొడక్టివిటీ కేటగిరీలో గ్రాక్‌ర్యాంకు 60నుంచి 2వ స్థానానికిఎగబాకింది.అయితే,చాట్‌జీపీటీ గత ఏడాదికాలంగా యాపిల్‌యాప్ స్టోర్ ఓవరాల్ చార్టుల్లో మొదటి లేదా రెండవ స్థానంలో స్థిరంగా కొనసాగుతోంది.యాపిల్ తన యాప్ స్టోర్ ఎడిటోరియల్ కంటెంట్‌లో చాట్‌జీపీటీని ప్రత్యేకంగా హైలైట్ చేయడం, సిరి, రైటింగ్ టూల్స్‌లో ఓపెన్‌ఏఐ టెక్నాలజీని విలీనం చేయడమే దీనికి కారణమని మస్క్ ఆరోపిస్తున్నారు.

## ప్రియురాలికి రొనాల్డో ఖరీదైన గిఫ్ట్



**పోర్చుగల్,ఆగస్టు12:** ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం,పోర్చుగల్ స్టార్ ఆటగాడు తన ఎనిమిదేళ్ల ప్రేమకు శుభంకార్డు వేశాడు.తన ప్రియురాలు,స్పానిష్ మోడల్ అయిన జార్జినా రొడ్రిగ్జ్‌తో నిశ్చితార్థం చేసుకున్నాడు.ఈ శుభవార్తను జార్జినా స్వయంగా ఇన్‌స్టాగ్రామ్‌లో వెల్లడించారు.రొనాల్డో తనకు తొడిగిన అత్యంత ఖరీదైన వజ్రపుటుంగరాన్ని చూపిస్తూ ఆమె షేర్ చేసిన ఫొటో ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టిస్తోంది. ముఖ్యంగా ఆ ఉంగరం ధరపై పెద్ద చర్చ జరుగుతోంది.తమ బంధాన్ని అధికారికంగా ప్రకటించిన జంటజార్జినా వేలికి ఉన్న ఈఉంగరం చూడటానికి చాలా పెద్దదిగా ఉంది. దీనిమధ్యలో భారీవజ్రం,దానికి ఇరువైపులా మరోండు చిన్న వజ్రాలు అమర్చారు.ఆభరణాల నిపుణులు ఈఉంగరం పైతమ అంచనాలను వెల్లడిస్తున్నారు.మధ్యలో ఉన్న ప్రధాన వజ్రం సుమారు 15నుంచి30 క్యారెట్ల మధ్య ఉండవచ్చని చెబుతున్నారు.దీని విలువ కనీసం 2 మిలియన్ డాలర్ల నుంచి 5మిలియన్ డాలర్ల(సుమారురూ.16.8కోట్లనుంచి రూ.42కోట్ల)వరకు ఉండొచ్చని రేర్ క్యారెట్ సీఈఓ అజయ్ ఆనంద్ తెలిపారు.ఉంగరం దార రూ.42 కోట్లు ఇక,జార్జినా తన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో రొనాల్డోను ట్యాగ్ చేస్తూ ఒకఉద్వేగభరితమైన క్యాప్షన్‌రాశారు.అవును,నేను ఒప్పుకుంటున్నాను. ఈ జన్మలోను,నా ప్రతి జన్మలోనూ'అంటూ తన అంగీకారాన్ని తెలిపారు. ఈ పోస్ట్ సౌదీ అరేబియాలోని రియాద్ నుంచి చేసినట్లు జియోలొకేషన్ చూపిస్తోంది.ప్రస్తుతం రొనాల్డో అక్కడి అల్‌నసర్ క్లబ్‌కు ఆడుతున్నవిషయం తెలిసిందే.రొనాల్డో,జార్జినా 2016నుంచి ప్రేమలో ఉన్నారు.మాడ్రిడ్‌లోని ఒక గూచీస్టోర్‌లో జార్జినా పనిచేస్తున్న సమయంలో వారిద్దరూ తొలిసారికలుసుకున్నారు.2017లో జ్యూరిచ్‌లో జరిగిన ఫిఫాఫుట్‌బాల్ అవార్డుల కార్యక్రమానికి తొలిసారిగా జంటగా హాజరై తమబంధాన్ని అధికారికంగా ప్రకటించారు. వీరికి అలనా మార్టినా,బెల్లా ఎస్మరాల్డా అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. బెల్లాతో పాటు పుట్టిన కవల సోదరుడు ఏంజెల్ పుట్టిన కొద్దిసేపటికే దురదృష్టవశాత్తు మరణించాడు.రొనాల్డోకు అంతకుముందే సరోగసీద్వారా,ఇతర సంబంధాల ద్వారా మరోముగ్గురు పిల్లలు ఉన్నవిషయం తెలిసిందే.ఈ ఎంగేజ్‌మెంట్ వార్తతో వారి అభిమానులు ఆనందంలో మునిగిపోయారు.ఈ జంటకు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## నారాయణమూర్తిని వన్ మ్యాన్ ఆర్మీగా అభివర్ణించిన త్రివిక్రమ్



**టాలీవుడ్,ఆగస్టు12:** సీనియర్ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌ప్రముఖ నటుడు దర్శకుడు ఆర్.నారాయణమూర్తి పై అభినందనల జల్లు కురిపించారు.ఇటీవల నారాయణమూర్తి దర్శకత్వంలో వచ్చిన కొత్త చిత్రం యూనివర్సిటీ పేపర్ లీక్ ను త్రివిక్రమ్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రత్యేకంగా వీక్షించారు.అనంతరం ఆయనచేసిన వ్యాఖ్యలు సినీవర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.నారాయణమూర్తి–సినీరంగంలో ఓసుదీర్ఘ యాత్ర త్రివిక్రమ్‌మాటల ప్రకారం,నారాయణమూర్తి సినీ పరిశ్రమలో ఎన్నోదశాబ్దాలుగా ప్రయాణిస్తున్న గొప్పవ్యక్తి.ఆయన వన్‌మ్యాన్ ఆర్మీ అని,ఆయన సినిమాల్లో రాజు ఆయనే,సైన్యాధిపతి ఆయనేనని అన్నారు.కథ ఆలోచన నుంచి విడుదల వరకు ఒక్కరే అన్నిటికీ బాధ్యత తీసుకుంటారు,అంటూఆయన ప్రశంసలు కురిపించారు.ప్రతిసినిమాకుసామాజిక అర్థం ఉండాలన్న అభిప్రాయం త్రివిక్రమ్ అభిప్రాయపడ్డారు, నారాయణమూర్తి ప్రతిచిత్రానికి ఒకసామాజిక సందేశాన్నిఇస్తారు.అణచివేతకు గురైనవారి తరఫున మాట్లాడే గొంతుక ఆయనది.అలాంటి గొంతుకలు వినిపించకపోతే,ఈ ప్రపంచం ఏకపక్ష ధోరణిలోకి దూసుకుపోతుంది.రాజీ పడకుండా జీవించడం అందరికి సాధ్యం కాదు తాను స్వయంగా కొన్ని సందర్భాల్లో రాజీ పడాల్సి వచ్చిందని పేర్కొన్న త్రివిక్రమ్,ఒక సినిమాలోని పాత్రకోసం నేను నారాయణ మూర్తిని అనుకున్నా.కానీ పారితోషికంతో ఆయనను కొనలేమని ఎవరో చెప్పారని అన్నారు.ఈ వ్యాఖ్య ద్వారా త్రివిక్రమ్, నారాయణమూర్తి విలువలు,నిబద్ధత గురించి ప్రత్యేకంగా వెల్లడించారు.

## బండి సంజయ్ క్షమాపణలు చెప్పాలంటూ లీగల్ నోటీసులు పంపిన కేటీఆర్

**హైదరాబాద్,ఆగస్టు 11:**తెలంగాణలో పెద్ద ఎత్తున చర్చకు దారితీసిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తాజాగా మరో కీలక మలుపు తిరిగింది.ఈ వివాదంలో కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై బీఆర్ఎస్ నేత కేటీఆర్ తీవ్రంగా స్పందించారు.బాధ్యతారహిత వ్యాఖ్యలపై ఆగ్రహం ఫోన్ ట్యాపింగ్ కేసులో బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు నిరాధారమని కేటీఆర్ తెలిపారు.కేంద్ర మంత్రిగా ఉన్న వ్యక్తి ఇలా బాధ్యతారహితంగా మాట్లాడడం అర్థవంతమా?అని ప్రశ్నించారు.అసత్య ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదారి పట్టించడం సరికాదని అన్నారు.లీగల్ నోటీసులతో హెచ్చరిక బండి సంజయ్‌కు లీగల్ నోటీసులు పంపినట్టు కేటీఆర్ స్పష్టం చేశారు. తనపై చేసిన వ్యాఖ్యలపై వెంటనే క్షమాపణలు చెప్పాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఇటువంటి దుష్ప్రచారాన్ని భవిష్యత్తులో పునరావృతం చేయవద్దని ఆయన హెచ్చరించారు.

## పాక్ అణు హెచ్చరికలపై అసదుద్దీన్ ఒవైసీ గట్టి కౌంటర్



**న్యూఢిల్లీ,ఆగస్టు11:**అమెరికా గడ్డపై నుంచిఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ భారత్‌పై అణు బెదిరింపులకు పాల్పడటం తీవ్ర కలకలం రేపింది.ఈ వ్యాఖ్యలను ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా ఖండించారు.కేవలం విదేశాంగ శాఖ ప్రకటనతో సరిపెట్టకుండా,ఈ అంశాన్ని మోదీ ప్రభుత్వం అమెరికా వద్ద బలంగా ప్రస్తావించాలని ఆయన డిమాండ్ చేశారు.అసదుద్దీన్ ఒవైసీమంగళవారం నాడు ఎక్స్ వేదికగా ఒవైసీ స్పందిస్తూ,భారత్‌ను ఉద్దేశించి పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఉపయోగించిన భాష,ఆయన చేసిన బెదిరింపులు తీవ్రంగా ఖండించదగినవి.అమెరికాగడ్డ పై నుంచి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం మరింత దారుణం.దీనిపై మోదీ ప్రభుత్వం కేవలం విదేశాంగ శాఖ ప్రకటనతో సరిపెట్టకుండారాజకీయంగాస్పందించాలి.అమెరికా ప్రభుత్వానికి గట్టిగా నిరసన తెలపాలి"అని పేర్కొన్నారు.భారత సైన్యాన్ని మరింతగా ఆధునికీకరించుకోవాలి:ఒవైసీ గత శనివారం అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రంలోని టాంపా నగరంలో పాకిస్థానీ ప్రవాసులతో ఏర్పాటు చేసిన ఒక ప్రైవేట్ డిన్నర్‌లో అసిమ్‌మునీర్ ఈవివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.మేం ఒక అణుశక్తిదేశం. మేంపతన మవుతున్నామని భావిస్తే, మాతోపాటుసగం ప్రపంచాన్ని ముంచేస్తాం"అని ఆయన హెచ్చరించినట్లు మీడియాలో కథనాలు వెలువడ్డాయి.పాక్ హెచ్చరికలకు స్పందించిన భారత్ పాక్ ఆర్మీ చీఫ్ వ్యాఖ్యలపై భారత ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. పాకిస్థాన్ చేసే అణు బ్లాక్‌మెయిల్‌కు లొంగిపోయే ప్రసక్తే లేదని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. జాతీయ భద్రతను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తేల్చిచెప్పింది.

## రాష్ట్రంలో బలవంతపు భూ సేకరణ : సిపిఎం

**విజయవాడ,ఆగస్టు12:** రాష్ట్రంలో కార్పొరేట్ పెట్టుబడిదారులకు లబ్దిచేకూర్చేందుకే బలవంతపు భూ సేకరణ చేస్తున్నారని రైతు సంఘం రాష్ట్ర పూర్వ. ప్రస్తుత సీపీఎం కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు. 2013 భూ సేకరణ, పునరావాసం చట్ట ప్రకారం పరిశ్రమలు, ప్రాజెక్టుల కోసం రైతులు, పేదల ఆమోదంతోనే భూ సేకరణ చేయాల్సి ఉండగా అందుకు విరుద్దంగా ప్రభుత్వాలు బలవంతపు భూసేకరణ చేపట్టడాన్ని ఆయన తప్పుపట్టారు. విజయవాడ మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో బలవంతంపు భూ సేకరణకు వ్యతిరేకంగా హైకోర్టు న్యాయవాధులు, నిర్వాసితులతో చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య అధ్యక్షత వహించారు. చర్చా కార్యాక్రమానికి ముఖ్య అతిథిగాహాజరైన వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారుల కోసం బలవంతంగా భూములు లాక్కోవద్దన్నారు. గత పదేళ్లలో ప్రాజెక్టుల నిర్మాణం కోసం 18 జిల్లాల్లో 1,91,472 ఎకరాల భూములను రైతుల వద్ద భోగాపురం ఎయిర్ పోర్టు, వంశధార, పోలవరం, గండికోట, నుంచి బలవంతంగా తీసుకున్నారని తెలిపారు. 2013 భూ సేకరణ చట్టాన్ని పాలకపక్షాలు తుంగలో తొక్కాయని ఆయన విమర్శించారు. ఇవి కాక మరో లక్ష ఎకరాలకు ప్రభుత్వం నోటీసులిచ్చిందన్నారు. ముఖ్యంగా వాన్పిక్, లేపాక్షిహబ్, సోలార్, గ్రీన్‌ఎనర్జీ, పోర్టుల పేరుతో సేకరించారన్నారు. అంతే కాకుండా కారిడార్లు, ప్రైవేట్ స్టీల్ ప్లాంట్లు,సోలార్,బల్కడ్రగ్,ఎస్ఐడ్లు, హైవేలు,అమరావతి రాజధాని పేరుతో లక్షలాది ఎకరాలు భూములు సేకరించారని విఎస్ఆర్ పేర్కొన్నారు.భూములిచ్చిన రైతులకున్యాయం చేయకుండా వారి పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదన్నారు.పోలవరం నిర్వాసితులకు నేటికీ న్యాయం జరగలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భూముల్చిన రైతులకు ఉపాధిలేక పెద్ద ఎత్తున ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారన్నారు.పరిశ్రమలు, ప్రాజెక్టుల పేరుతో గత పదేళ్ళలో రాష్ట్రంలో భూసేకరణ,భూసమీకరణ ద్వారా సేకరించిన భూములు ఎన్ని ఎకరాలు? కార్పొరేట్లకు కేటాయించిన భూములెన్ని?ఆయా పరిశ్రమల ద్వారా స్థానికులకు దక్కిన ఉద్యోగాలెన్ని?నిర్వాసితులకు పరిహారం,పునరావాసం లెక్కలపై సామాజిక అధ్యయనం చేయిస్తే ప్రభుత్వ డొల్లతనం బయట పడుతుందని అన్నారు.పరిశ్రమలు,ప్రాజెక్టులకోసం రైతులు,పేదలఆమోదంతోనే భూ సేకరణ చేయాలని, పూర్తినష్టపరిహారం,పునరావాసం కల్పించిన తర్వాతనే ప్రాజెక్టు కల్పించాలన్నారు.

## క్రాప్ లోన్లకు సిబిల్ స్కోర్ - రైతులకు మంజూరు కాని లోన్లు

**హైదరాబాద్,ఆగస్టు12:**క్రాప్ లోన్లకు సిబిల్ స్కోర్–రైతులకు మంజూరు కాని లోన్లు:రాష్ట్రంలో ఖరీఫ్‌సాగు ముమ్మరంగా సాగుతోంది.వంటలపెట్టుబడులకు అవసరమైన రుణాల కోసం రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. నిబంధనల పేరుతో కొర్రి వేసి రుణాలు ఇవ్వ కుండా బ్యాంకులను రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి.గతంలో ఎన్నడూ లేని విధం గా పంట రుణాలను మంజూరు చేయాలంటే సిబిఎల్ క్రెడిట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఇండియా లిమిటెడ్ స్కోరు తప్పని సరిగా ఉండాలని స్పష్టం చేస్తున్నాయి.అందులో మంచి పాయింట్లు ఉంటేనే పంట రుణాలు ఇస్తామని పలు బ్యాంకులు రైతాంగాన్ని ఇబ్బం దులకు గురి చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్త తున్నాయి.ఆర్బీఐ నిబంధన పేరుతో పంట రుణాలకు సైతం సిబిల్ స్కోర్ను బ్యాంకులు పరిగణనలోకి తీసుకుంటున్నాయి. సిబిల్ స్కోర్ కనీసం 650 నుండి 700 పాయింట్లు ఉంటేనే రుణాలు మంజూరు చేస్తామని బ్యాంకు అధికారులు చెబుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఈ సిబిల్ స్కోర్తో ప్రధానంగా చిన్న,సన్నకారు,మధ్య తరగతి రైతులు పంటరుణాలు పొందలేని పరిస్థితి ఏర్పడింది.అదేవిధంగా రుణాల రికవరీలో మూడేళ్ల ట్రాక్ రికార్డ్ చూస్తు న్నామని,ఆ రికార్డు సరిగా ఉంటే రైతులకు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్నా రుణాలు ఇస్తున్నామని బ్యాంకు అధికారులు చెబుతున్నారు. గత రుణాల చెల్లింపుల్లో ఒకటి,రెండు నెలల వ్యత్యాసం ఉన్నా రుణాలు మంజూరు చేస్తున్నామని పేర్కొంటున్నారు.చాలా మందికి ట్రాక్ రికార్డు ఉండడం లేదు. 2014లో రాష్ట్రవిభజన తర్వాత రాష్ట్రంలో రుణమాఫీ పథకం దశలవారీగా అమలు చేయడంతో పంటరుణాలు పొందిన రైతులందరికీ రుణాల మాఫీకి ఐదేళ్ల సమయం పట్టింది.ఆదేవిధంగా వడ్డీల భారమూ ఎక్కువైందన్నారు.



## ధనుశ్‌తో డేటింగ్ పుకార్లపై క్లారిటీ ఇచ్చిన మృణాల్ ఠాకూర్

**టాలీవుడ్,ఆగస్టు12:** తెలుగు చిత్రాల ద్వారా అభిమానులను సంపాదించుకున్న బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్,కోలీవుడ్ హీరో ధనుశ్‌తో తనపై వస్తున్న డేటింగ్ పుకార్లపై మొదటిసారి స్పందించారు.ధనుశ్ నాకు మంచి స్నేహితుడు మాత్రమే అంటూ క్లారిటీ ఇచ్చారు.డేటింగ్ పుకార్ల పైస్పష్టత ఇచ్చిన మృణాల్ ఒకఇంటర్వ్యూలో మాట్లాడుతూ,ధనుశ్ నాకు కేవలం స్నేహితుడే.మాతో సంబంధించి బయట జరుగుతున్న కథనాల్లో ఏమీనిజం లేదు.వాటిని పట్టించుకునే అవసరంలేదు,అని మృణాల్ ఘాటుగా స్పందించారు.ఇటీవల సన్ ఆఫ్ సర్దార్ 2 ఈవెంట్‌లో ధనుశ్,మృణాల్ కలిసి కనిపించడంతో వారి మధ్యప్రేమ ఉందన్న పుకార్లుఊపందుకున్నాయి కానీ మృణాల్ వివరణ ఇస్తూ,ఈవెంట్‌కు ధనుశ్ ను అజయ్‌దేవగణ్ ఆహ్వానించారు.అది ప్రొఫెషనల్ ఇన్విటేషన్ మాత్రమే.దాన్ని తప్పుగా అర్థం చేసుకోవద్దు" అని చెప్పారు.సోషల్ మీడియాలో వైరల్ తాజా రూమర్లకు కారణాల్లో ఒకటి, మృణాల్.ధనుశ్ సోదరీమణుల ను ఇన్‌స్టాగ్రామ్ లో ఫాలో అవ్వడం కూడా.అలాగే, ఇద్దరూ కొన్ని ప్రైవేట్ పార్టీల్లో కలిసిన వీడియోలు వైరల్ అవ్వడం పుకార్లకుమంటపెట్టినట్లయింది.అయితే వీటన్నిటిపై మృణాల్ క్లారిటీ ఇచ్చారు.గత వైవాహిక జీవితం ముగించిన ధనుశ్ 2022లో రజనీకాంత్ కుమార్తె ఐశ్వర్యతో విడాకులు తీసుకున్న సంగతి తెలిసిందే.వారికి ఇద్దరుకుమారులుఉన్నారు.ఆయన ప్రైవేట్‌లైఫ్ పై అప్పటినుంచి పలుఊహాగానాలు ప్రచారంలోకి వచ్చాయి.

## నేడు పోలీసు విచారణకు హాజరు కానున్న రామ్ గోపాల్ వర్మ

**టాలీవుడ్,ఆగస్టు12:**సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మరోసారి వార్తల్లోకెక్కారు.గతంలో విడుదలైన వ్యూహం సినిమాకు సంబంధించిన వివాదంలో వర్మపై కేసులు నమోదైన విషయం తెలిసిందే.తాజా పరిణామాలతో,వర్మ ఈరోజు ఒంగోలు పోలీస్ స్టేషన్ విచారణకు హాజరవుతారా?అన్నదే ప్రస్తుతం ఉత్కంఠ రేపుతోంది.వివాదానికి కారణమైన మార్ఫింగ్ ఫొటోలు విడుదలైన వ్యూహం సినిమా ప్రమోషన్ సమయంలో వర్మ తన సోషల్ మీడియా ఖాతాల్లో రాష్ట్ర రాజకీయ నాయకు లైన చంద్రబాబు నాయుడు, పవన్‌కళ్యాణ్,నారాలోకేశ్‌ల మార్ఫింగ్‌ఫొటోలను షేర్‌చేశారు.వీటికి తోడుచేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని ఆరోపిస్తూ మద్దిపాడు పోలీస్‌స్టేషన్‌లో ఆయన పై కేసునమోదైంది.హైకోర్టు బెయిల్–విచారణకు హాజరు కావాల్సిన షరతువర్మ ఈ కేసులో హైకోర్టులో బెయిల్ పొందారు.అయితే,పోలీసులు జరిపే విచారణకు తప్పకుండా హాజరుకావాలని న్యాయస్థానం షరతు విధించింది.ఈ నేపథ్యంలో,వర్మ గత ఫిబ్రవరిలో ఒంగోలు రూరల్ పోలీస్ స్టేషన్‌కు విచారణ నిమిత్తం హాజరయ్యారు.

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి




DOWNLOAD